# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | 8 | మే | 2024 పేజీలు: 9


## ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు



కోదాడ టౌన్ మే 7( ప్రజా జ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసామని కోదాడకు చెందిన తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు తెలిపారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం రద్దు ..మిగతా 2లో

# ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి



70 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ దేశానికి చేసింది ఏమీ లేదు

బిజెపి అధికారంలోకి వచ్చి ప్రపంచంలో భారత్ దేశానికి గుర్తింపు తెచ్చింది

తెలంగాణలో బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలి

తెలంగాణని అని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

అమలు కానీ హామీలతో కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తుంది

మళ్లీ దేశ ప్రధాని నరేంద్ర మోడీనే

ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి

కోదాడ ఎన్నికల ప్రచార సభలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ల శర్మ

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి ప్రపంచంలో భారత్ దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని రామ్మూర్తి నగర్ లో నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 70 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిందేమీ లేదని దేశం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో టెర్రరిజం నక్సలిజం రూపు ..మిగతా 2లో



## మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో చేరికల జోరు

### ఖాళీ అయిన టిడిపి
### క్యూ కట్టిన బిఆర్ఎస్ నేతలు

సంస్థాన్ నారాయణపురం, మే 07, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతున్నది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరేవారిని ఎవరు అడ్డుకోవద్దని, మండల గ్రామస్థాయిలలో ఎవరి ప్రాధాన్యత వారికి ఇస్తానని చెప్పడంతో మరింత చేరికల జోరు పెరిగింది. ప్రతినిత్యం క్యాంపు కార్యాలయంలో, సభలు సమావేశాలలో, కార్నర్ మీటింగ్ లలో, ప్రచార కార్యక్రమాలలోనూ బిఆర్ఎస్, టిడిపి, బిజెపి పార్టీల నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్‌కు ..మిగతా 2లో

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలను భారీ మెజారిటీతో గెలిపించండి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



2

## పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు పక్కాగా ఉండాలి

అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు



2



# ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

మారిందన్నారు. అవినీతి కాంగ్రెస్ పాలన నుండి విముక్తి పొంది, అవినీతి లేని ప్రభుత్వ పాలన అందిస్తుందన్నారు. ఈనెల 13 తారీఖున మీరు నొక్కే బటన్ మన దేశ భవిష్యత్తును మారుస్తుందనన్నారు. తెలంగాణలో 14 నుండి 15 ఎంపీ సీట్లు బిజెపి పార్టీ గెలుస్తుందని ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం అన్నారు. 500 సంవత్సరాల నుండి జరగని రామ మందిర నిర్మాణం ను జనవరి 22 న రాముడు విగ్రహం ప్రతిష్ట చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే అన్నారు. మన దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ మరోసారి ప్రభు



# ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు

మొదటి పేజీ తరువాయి...

చేయడంతో పాటు భారీగా పెంచిన ఫిట్నెస్ చార్జీలు తగ్గింపు ఇంకా అనేక రకాల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంలో ఉన్న లక్షలాది కార్మికులు ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తీర్మానం చేసినట్లు వారికి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం లారీ యజమానులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు అమలు చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ ఆవుల. రామారావు, సెక్రటరీ. దుర్గాప్రసాద్, ట్రెజరర్. గణేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు జగన్నాథ రెడ్డి, సలీం, సాదిక్ భాయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు...

# మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో చేరికల జోరు



మొదటి పేజీ తరువాయి...

చెందిన చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సంస్థ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మునుగోడు, నాంపల్లి జెడ్పిటిసిలు సహా పలువురు నేతలు కాంగ్రెస్లో చేరి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వెన్ను దన్నుగా నిలిచారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల ముందు గత కొన్ని రోజులుగా చేరికల హోరు కొనసాగుతున్నది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇంతకాలం తెలుగుదేశం పార్టీకి పెద్దదిక్కుగా మారి నియోజక వర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం చేయడానికి అధినేత చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోకపోవడంతో ఇక చేసేది లేక నేతలంతా తమ దారిని తాను చూసుకుంటున్నారు. అందులో భాగమే జక్కలి ఐలయ్య యాదవ్, చౌటుప్పల్ సంస్థ నారాయణపురం టిడిపి మండల కమిటీ అధ్యక్షులు హన్నుబాయి, ఏర్పుల సుదర్శన్ సహా తన అనుచర గణాన్ని తీసుకొని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇక ఇటీవల వరకు అధికారంలో కొనసాగిన బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని చెప్పవచ్చు. కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ పార్టీని మరింత బలహీనపరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అనుచరులు సొంత గ్రామం లింగంవారి గూడెం కు చెందిన మండల కమిటీ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, సర్వేలు గ్రామానికి చెందిన సంస్థాన్ నారాయణపురం మండల జెడ్పిటిసి సభ్యురాలు వీరమల్ల భానుమతి వెంకటేశం తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు చిమిర్యాల సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి, సేరిగూడెం సర్పంచ్ సత్యనారాయణ, రాచకొండ, కడిల బై తండా ల సర్పంచులు, కంకణాలగూడెం ఎంపీటీసీ దోనూరు శ్రావణి, చిల్లాపురం ఎంపీటీసీ విజయలక్ష్మి, సహా ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, కత్తుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్, గంగ మూల తండా మాజీ సర్పంచ్ సునీత రాజు నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరెంటోతు లచ్చి రామ్ నాయక్, డైరెక్టర్ గడ్డం పాపమ్మ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షురాలు, కొర్ర రాములు తో సహా వివిధ పార్టీల నుంచి 86 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల చౌటుప్పల్, చండూరు పురపాలక సంఘాలకు చెందిన పలువురు డైరెక్టర్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించే దిశగా నియోజకవర్గంలో ప్రతి మండలంలోని ఈ చేరికల హోరు కొనసాగుతూ ఉన్నది.

# పోలింగ్ కేంద్రాల్లో మౌఖిక వసతులు పక్కాగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్, మే 07(ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పోలింగ్ కేంద్రాల్లో మౌఖిక వసతుల కల్పన పై జిల్లా అదనపుకలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక తో కలసి, సెక్టార్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గరగా ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, విద్యుత్, లైటింగ్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, వీల్ ఛైర్స్, మెడికల్ శిబిరాలు అలాగే త్రాగునీటి సదుపాయాలు తప్పక ఉండేలా చూడాలని సూచించారు. సెక్టార్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై ప్రతి కేంద్రాన్ని సందర్శించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. తేదీ. 12.05.2024, 13.05.2024న నిరంతర విద్యుత్ ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో సెక్టార్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలను భారీ మెజారిటీతో గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి, రూరల్ మే 7(ప్రజాజ్యోతి): భువనగి పట్టణం లోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కార్మికుల, మరియు ప్రజల వద్దకు వెళ్లి రానున్న లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల, కిరణ్ కుమార్ రెడ్డి చేతి, గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్ధించిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ మతతత్వ పార్టీ ఎస్సి, ఎస్టీ బీసీ, మైనారిటీ ల రిజర్వేషన్ తొలగిస్తామని బాహటంగా చెబుతుందని, అలాగే రాష్ట్రం లో సీ.ఏ.ఏ, ఎన్ ఆర్ సీ అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. అటువంటి మత, రాజకీయాలకు పాల్పడే బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీ ని బొందపెట్టి, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ, అమలు చేస్తున్న 6గ్యారంటీ ల ఉచిత పథకాలను, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ వస్తే ఇంకా మరిన్ని ఉచిత పథకాలు వస్తాయని, ఇవన్నీ అమలు కావాలంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సి పాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు, కూర వెంకట్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, తంగెల్లపల్లి రవికుమార్, అంగడి నాగరాజు ఎండీ మజహర్, ఎండీ అవేస్, మహిళ నాయకులు, కాళ్య స్వాతి, దొనకొండ, వనిత లక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటిది

**సేవాదళ్ లేనిదే కాంగ్రెస్ లేదు**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి,మే 7 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ ఆర్డికర్ జయంతి సందర్భంగా, ఆర్.బి.నగర్ నందు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,పూలమాలవేసి నివాళు లర్పించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా,ఉద్యమం,కర్ర సాము గ్రామ గ్రామాన నిర్వహించి బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి మన భారతదేశ స్వతంత్ర పోరాటంలో,స్థాపించిన హిందుస్థాన్ సేవాదళ్ భారత దేశంలో స్వతంత్రం వచ్చినంక కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నెహ్రూ హయాంలో విలీనం చేశారని సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ కి వెన్నెముక అని ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమం లో,రాష్ట్ర సెక్రెటరీ సేవాదళ్ పిట్టల బాలరాజ్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల,రవీందర్,పార్లమెంట్ ఇన్చార్జి సుబ్బరి శ్రీనివాస్ వాజిద్,రాష్ట్ర పిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్,పీసీసీ డెలికేట్ తంగెళ్లపల్లి,రవికుమార్ భువనగిరి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ మున్సిపల్,చైర్మన్ పోతాంశెట్టి వెంకటేష్,బర్రె జాంగిర్ సోమయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సోమ రవీందర్ రెడ్డి మరియు,ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి,హరిప్రసాద్ జిల్లా కన్వీనర్ దేవరకొండ మహేష్ సేవాదళ్,మహిళ జిల్లా అధ్యక్షు రాలు నీలం పద్మ టౌన్ మహిళా అధ్యక్షురాలు కాల్య స్వాతి, దొనకొండ వనిత వాలంటరీలు పాల్గొన్నారు.




## ఓటు వినియోగంపై ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన

**అవగాహన కల్పిస్తున్న ఐకెపి ఎపిఎం మీనా**

ఆలేరు, మే 7,(ప్రజాజ్యోతి): ఎన్నికలలో ఓటు సద్వినియోగం పై మంగళవారం ఆలేరు మండల సమైక్య కార్యాలయంలో ఏటీఎం మీనా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమంగా ఉపయోగించుకోవాలని, నిజాయితీ గల అభ్యర్థిని ఎన్నుకునేందుకు ఓటు ముఖ్యమైందని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన గ్రామ సంఘం సభ్యులు, మండల సమైక్య సభ్యులు, వివోలచే ఓటర్ ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సిసి సరస్వతి, మండల సిబ్బంది, వివో లు, గ్రామ సంఘాల ప్రతినిధులు, మండల సమైక్య ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎండి జహంగీర్ గెలుపుకై బైక్ ర్యాలీ

**సిపిఎం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్**

భూదాన్ పోచంపల్లి, మే 07 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుకై బుధవారం జరిగే బైక్ ర్యాలిని జయప్రధం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కార్మికుల హక్కుల కోసం నిరంతరం అనేక ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్లమెంటులో ప్రజల గొంతుకను వినిపించే ప్రజా ఉద్యమ నాయకుడు ఎండి జహంగీర్ గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాగిల్ల లింగారెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, కోట రామచంద్ర రెడ్డి, మంచాల మధు సిపిఎం నాయకులు కోడెం రమణ, ఎలగేటి రాజశేఖర్, గురిజాల శ్రీధర్ , పట్టణ నాయకులు దుబ్బాక జగన్,కుంభం జనార్ధన్. సోమయ్య పాల్గొన్నారు.




# అంధులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**అన్ని కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన.**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్**
**ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,మే 07(ప్రజాజ్యోతి): అంధులు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారు లకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ మెదటి అంతస్తు లోని (ఎఫ్11) కాన్ఫరెన్స్ హాల్ లో ఓటు వినియోగం పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 తేదిన జరిగే ఓటింగ్ సందర్భంగా అంధులకు జిల్లా వ్యాప్తంగా ఓటును వినియోగించుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని అన్నారు.అన్ని ప్రాంతాల్లో వీల్ చైర్స్,ర్యాంప్స్ సౌకర్యాలు అలాగే అంధులకు బ్రెయిలీ లిపిలో ఓటును బ్యాలెట్ పేపర్ తో ఉపయెగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రం లో బ్రెయిలీ లిపి లో బ్యాలెట్ పేపర్ అలాగే ఈవీఎం మిషన్ పై కూడా బ్రెయిలీ లిపి ఏర్పాటు చేయటం జరిగిదని అన్నారు.జిల్లాలో అంధులు,దివ్యాంగులు అందరు తమ యొక్క ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో అంధులు 2193 మంది ఉన్నారని ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించేలా అన్ని కేంద్రాల్లో సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో దివ్యాంగులు 96.51 శాతం,ఒక్క తుంగతుర్తి నియోజకవర్గంలో 98.21% ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.స్వీప్ కార్యాచరణలో భాగంగా అంధులు,వికలాంగులు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.దివ్యాంగులకి ప్రభుత్వం ఉచిత రవాణా,వికలాంగులకి (అంధులకి) పోలింగ్ బూత్ వద్ద వీరికి సహాయపడేలా వాలంటీర్లు నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారిణి వి.వెంకట రమణ,బ్రెయిలీ లిపి ట్రైనర్ శ్రీనివాస్,సీడీపీఓ లు,కిరణ్మయి, శ్రీవాణి,సాయిగీత,పారిజాత,హేమ,అంధుల సంక్షేమ ప్రెసిడెంట్స్ వెంకటయ్య, ఉపేంద్ర జిల్లాలోని అంధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ టాఫర్ విద్యార్థులకు ఘన సన్మానం

నాంపల్లి, మే, 07(ప్రజాజ్యోతి):మండలంలోని ఆదర్శ పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్లుగా నిలిచిన మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి నవ్య 9.5 ఆదర్శ పాఠశాల టాపర్, పల్లెటి అఫియా 9.5 హై స్కూల్ టాపర్స్ కు మంగళవారం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్బంగా యువజన సంఘం అధ్యక్షులు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ లక్షలు పోసి సంపాదించుకునే జ్ఞానం కన్నా కష్టం నుంచి వచ్చే జ్ఞానం, విజ్ఞానం గొప్పదని మా గ్రామ విద్యార్థులు నిరూపించారని తెలిపారు. ముందు ముందు ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ సందర్బంగా బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొలగోని అంజయ్య, చింతపల్లి శ్రీను, కలగోని జగన్,బోల్గం శ్రీకాంత్, పంగ లింగస్వామి, కనకటి శేఖర్, ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన శ్రీ రాబర్ట్ సింగ్ క్షత్రిమయుం ఐఏఎస్

తుంగతుర్తి మే 7 ( ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నిక పోలింగ్ ఏర్పాట్లను పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ శ్రీ రాబర్ట్ సింగ్ క్షత్రిమయుం ఐఏఎస్ మండల కేంద్రాన్ని మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు, డీఎస్పీ జి.రవి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి %ఉ% తుంగతుర్తి తహసిల్దార్ రమణారెడ్డి , ఎంపీఓ భీమ్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అబ్జర్వర్ గా వచ్చిన రాబర్ట్ సింగ్ ఐఏఎస్ మండల కేంద్రంలో నీ సమస్యా త్మక(231,232,233,235,236) పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి సూచించారు. ఎన్నికలకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.



## చామల గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం



నాంపల్లి, మే, 07(ప్రజా జ్యోతి):మండలంలోని గట్లమల్లేపల్లి, ముష్టిపల్లి గ్రామాలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజల సంక్షేమ ఆరు గ్యారెంటీలను పథకాలను వివరిస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు మట్టిపల్లి యాదయ్య, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, గ్రామ నాయకులు జడ బిక్షం, శ్రీను, వెంకట్ రెడ్డి, ఆర్.రాము, ఎం.జనార్దనరెడ్డి, ఇ.బాలురాజు సాయిలు, సైదులు, తిరుమల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో క్యామ మల్లేశంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



భూదాన్ పోచంపల్లి, మే07 (ప్రజాజ్యోతి): కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపిస్తాయని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో బిఅరెస్ నాయకులు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఅరెస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ కౌన్సిలర్లు గుండు మధు దేవరాయ కుమార్ సామల మల్లారెడ్డి పెద్దల చక్రపాణి బిఅరెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం ఎల్ఓసి పంపిణీ



భూదాన్ పోచంపల్లి, మే 07 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎల్ ఓసిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామనికి చెందిన జింక గోపాల్ కు మంజూరు అయిన 3 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పానగంటి లింగస్వామి బద్దం రాజేశ్వర్ గౌడ్ మొగిలిపాక లింగస్వామి గుగులోత్ శ్రీహరి నాయక్ జింక అనిల్ జింక వెంకటేష్ పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్



తుర్కపల్లి మండలం, మే 07 (ప్రజా జ్యోతి) పార్టీ మారిన మాజీ సర్పంచ్ దొంకెన మల్లేష్. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయనతో పాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కే నర్సింగ రావు, గొనె చంద్రం, సింగం శ్రీకాంత్, సింగం సురేందర్, శివరాత్రి నర్సింహులు, బర్ల పోషయ్య, తుటి సత్తయ్య, తూటి మహిపాల్, బర్ల ప్రవీణ్, తూటి మహేందర్, దుబ్బాక రాములు, దొంకేనా యాదయ్య, కొన్నే పండరి, దొంకేనా రమేష్, కర్ణాకర్, ఊరటి మల్లేష్, తూటి మహేష్, పాండు, నరేష్, కనకయ్య, బర్ల స్వామి లతో పాటు సుమారు 30 మంది తో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రము లోనే కాదు కేంద్రం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మెరుగైన అభివృద్ధి చేసుకోవచ్చు అని, భారీ మెజారిటీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని అన్నారు.

# నిరంకుశ బిజెపికి బుద్ధి చెప్పాలి



కోదాడ టౌన్ మే 7 (ప్రజా జ్యోతి): గత 10 ఏళ్లలో మోడీ ప్రజలకు ఏమి చేశారో ప్రజలకు చెప్పకుండానే హిందూ ముస్లింల మధ్యన విద్వేషాలు పెంచే రాజకీయాలు చేస్తున్నారని కోదాడ టీపీ జేఏసీ చైర్మన్,రాయపూడివెంకటేశ్వరరావు( చిన్ని ) అన్నారు. మంగళవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లో టీపీజేఏసీ ఆధ్వర్యంలో మోడీ చేసిన నిరంకుశ ప్రజా వ్యతిరేక పాలనను అవినీతినిప్రశ్నించాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలో దించి ప్రజలకు కనీస స్వేచ్ఛ లేకుండా చేసినటువంటి బీఆర్ఎస్ పార్టీ బిజెపిపార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈనెల 10న టి పి జెఏసి ఆధ్వర్యంలో కోదాడ లాల్ బంగ్లాలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా టి పి జేఏసీ కన్వీనర్ ముత్తవరపు రామారావు మాట్లాడుతూ పది సంవత్సరాల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాలా తీసిందన్నారు. ప్రజల ఆకాంక్షల నెరవేర్చాల్సింది పోయి ప్రజలను పక్కదారి పట్టిస్తూ మూడోసారి అధికారంలోకి రావాలని మోడీ ప్రయత్నిస్తున్నారన్నారు. వారి ప్రయత్నాన్ని ప్రజలు గమనించి ఎన్నికల్లో బిజెపిని బీఆర్ఎస్ ను ఓడించాలన్నారు. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముత్యాలు మాట్లాడుతూ విద్యా వైద్యం వ్యవసాయం కార్మికులు అన్ని రంగాల్లో బిజెపి విఫలమైందని, రాబోయే ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిజేఏసీ నాయకులు జి ఎల్ ఎన్ రెడ్డి, వక్కవంతుల నరసరావు, ఉదయగిరి, లతీఫ్, కోటయ్య, డిఎన్ స్వామి, పాముల భాస్కర్, డి వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 10వ తారీకు 10 గంటలకు టి పి జెఏసి ఆధ్వర్యంలో కోదాడ లాల్ బంగ్లాలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే జహంగీర్ ని గెలిపించాలి

**సిపిఎం పార్టీకి మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్న ఆ పార్టీ నాయకులు.**

ఆలేరు, మే 7, (ప్రజాజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంటు స్థానానికి సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎం డి జహంగీర్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిస్తూ ఆ పార్టీ నాయకులు మంగళవారం ఆలేరు పట్టణంలోని క్రాంతి నగర్, సిల్క్ నగర్, మార్కండేయ నగర్ కాలనీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, కార్మికుల, కర్షకుల, ప్రజల సమస్యలపై పోరాటాలు చేసే జహంగీర్ ను గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, మొరిగాడి రమేష్, గనగాని మల్లేష్, బాలరాజు, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, ఎండి అమీర్, ఉపేందర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.



## చామల గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం



భూదాన్ పోచంపల్లి, మే07 (ప్రజా జ్యోతి): మున్సిపాలిటీలోని ముక్తపూర్ లో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజల సంక్షేమ ఆరు గ్యారెంటీలను పథకాలను వివరిస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు అధ్యక్షుడు నార్లకంటి రామ్ రెడ్డి రెండో వార్డ్ అధ్యక్షుడు ఇటమోని మహేష్ సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి ఇటమోని నరేందర్ కొండమడుగు రాజు గోదాసు శ్రీశైలం సిద్ధగోని మహేష్ కొండమడుగు మల్లేష్ భాస్కర్ శ్రీకాంత్ బాలకృష్ణ బద్దం రాజు బండారు బాల్ రెడ్డి వినోద్ రెడ్డి రవి ఒంట్టేదు ఎల్లయ్య గోదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలు అగ్ని పాలు

**హరితహారంపై అధికారుల నిర్లక్ష్యం**
**రోడ్లకు ఇరువైపులా కాలిపోతున్న చెట్లు**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 7(ప్రజా జ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో హరితహారం ప్రతి ఏటా లక్ష్యం మేర హరితహారం మొక్కలు నాటుతున్న వాటి సంరక్షణ మాత్రం గాలికి వదిలేస్తున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రోడ్లకు ఇరువైపులా వేల సంఖ్యలలో మొక్కలు నాటుతున్నారు. కానీ వాటి సంరక్షణ బాధ్యతలు మాత్రం పట్టించుకోవడం లేదు రోడ్డుకు ఇరువైపులా గడ్డి ఏపుగా పెరగడం వేసవిలో గడ్డి ఎండిపోవడం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు పెట్టడంతో హరితహారం మొక్కలు చెట్లు కూడా కాలి బూడిద అవుతున్నాయి కానీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలుతావిస్తోంది. అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం తరువాత పట్టించుకోకపోవడం అధికారులకు పరిపాటిగా మారింది. మొక్కల చుట్టూ పెరిగిన గడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెడుతున్నారు. ఈ కారణంగా హరితహారం చెట్లు కాలిపోతున్నాయి మంగళవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం సింగారెడ్డి పాలెం గ్రామ పంచాయితీకి పరిధిలో ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలు కాలిపోతున్న దృశ్యం కనిపించాయి అదేవిధంగా మండలంలోని చాలా గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఇలా ప్రతి సంవత్సరం జరుగుతున్న అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గానీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మరికొన్ని గ్రామాలలో చెట్లకు నీళ్లు పెట్టకపోవడంతో చెట్లు ఎండవేడికి ఎండిపోతున్నాయి హరితహారం చెట్ల సంరక్షణ బాధ్యతను పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జానారెడ్డి నగర్ నుండి ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా లింగాల ఎక్స్ రోడ్డు వరకు వేల సంఖ్యలో హరితహారం మొక్కలు నాటితే వందల సంఖ్యలో మొక్కలు బ్రతకలేదని నాటిన మొక్కలు అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వేల



మొక్కలు నాటుతున్న ఎన్ని మొక్కలు బతికాయి అని అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోతుంటే కాలిపోతుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని. ప్రభుత్వానికి ప్రజలు పన్నుల రూపంలో సొమ్ము చెల్లిస్తేనే ప్రభుత్వ అధికారులు జీతాలు తీసుకుంటున్న ఆయా శాఖల అధికారులు తమ విధులను ఎందుకు సక్రమంగా నిర్వహించరని ప్రశ్నిస్తున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన ఉపాధి హామీ సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా అధికారులు స్పందించి హరితహారం మొక్కలు ఎండిపోకుండా కాలిపోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కార్యదర్శుల వివరణ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వరి పొలాల రైతులు గుర్తుతెలియని వ్యక్తులు వరి పొలం కోయ కాలుకు నిప్పు పెట్టడం వలన హరితహారం మొక్కలు కాలిపోతున్నాయని వారు వివరణ ఇచ్చారు.

# నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**






సూర్యాపేట కలెక్టరేట్,మే 07 (ప్రజాజ్యోతి): మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరం లో మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోలు ఇంజనీరింగ్ అధికారుల స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక,మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా త్రాగు నీటి సమస్య తలత్తె అవకాశం ఉందని,రాగల 15 రోజులు అధికారులు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు.స్పెషల్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో వారికి కేటాయించిన వార్డుల ప్రకారం ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల అభిప్రాయాలను స్వీకరించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.మట్టపల్లి,కృష్ణాపురం డబ్ల్యూ టిపీల ద్వారా 90 ఆవాసాల గ్రామాలకు త్రాగునీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నియోజకవర్గాల వారీగా త్రాగునీటి సరఫరా గురించి తెలుసుకున్నారు.ఎండ తీవ్రత వల్ల నీటి ఎద్దడి ఏర్పడినట్లయితే గ్రామాలలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా త్రాగునీటిని అందించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.అన్ని నియోజకవర్గాలలో త్రాగునీటి నిల్వల కొరకు శాశ్వత ఏర్పాట్ల పై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలకు ప్రతిరోజు నీటి సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.మున్సిపాలిటీలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక అధికారులు చిన్న చిన్న సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రానున్న 15 రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు తాగునీరు అందే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వి వి అప్పారావు,సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్,కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ,హుజూర్నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులు,మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాసరావు,అరుణాకర్ రెడ్డి,సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ ప్రసాద్,కోదాడ రమాదేవి,తిరుమలగిరి రామదుర్గారెడ్డి,హుజూర్నగర్ శ్రీనివాస్ రెడ్డి,నేరేడుచర్ల అశోక్ రెడ్డి,ఆర్టీవో సురేష్ కుమార్ మున్సిపల్ ప్రత్యేక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రఘువీర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి**



హాలియా,మే7(ప్రజా జ్యోతి) బీ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,నాగేళ్ల కృష్ణారెడ్డి, నసీరుద్దీన్,నకిరేకంటి సైదులు నెర్మట కృష్ణారెడ్డి,కరుణాసాగర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,మే 07 (ప్రజాజ్యోతి): ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించ రాదు.ఓటు హక్కు వినియోగించుకోవడం ఒక సామాజిక బాధ్యత భావించాలని ఓటర్ల అవగాహన కొరకు బుధవారం ఉదయం 8 గంటలకు సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు మోటార్ బైక్ ర్యాలీని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.స్విప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలలో చైతన్యం తీసుకురావడానికి బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకోవాలని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యతని తెలియజేయుట కొరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీని ప్రముఖ ఆంగ్ల పత్రిక ఇండియన్ ఎక్స్ప్రెస్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు ఎవరు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘించరాదని,కేటాయించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వేబెక్స్ ద్వారా తెలిపారు.

## భూసార పరీక్ష ప్రతి రైతు తప్పనిసరి చేసుకోవాలి

**కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ. కిరణ్**

పెనపహాడ్ ప్రతినిధి మే 7(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నుర్జన్ పేట తండా గ్రామంలో మంగళ వారం భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చుని. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కే.వి.కే-గడ్డిపల్లి కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 7893989055 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు జనుపుల శ్రీను, దరావత్ మస్తాన్, బానోత్ వెంకట్ శ్వర్లు, సూర్యనరాయణ, బానొత్ విజ్జ మరియు తదితరులు పాల్గొన్నారు.




## రఘువీర్ గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

హాలియా,మే6(ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హాలియా మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో విస్తృత ప్రచారం చేపట్టారు..గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తు వేసి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీ కార్డులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు,కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని ప్రచారంలో తెలియజేశారు.మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి



భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,ముజ్జా శ్రీహరి, కాకునూరి చిన నారాయణ,కొంగరి రమణయ్య,చిందే లక్ష్మణ్,చెరుపల్లి ముత్యాలు,,ముజ్జాశివ మారయ్య, మహమ్మద్ బాబుద్ధీన్,కాలే మాలకొండయ్య,శ్రీను,కుమ్మరి కుంట మని,కోక శ్రీను,సిపిఎం పార్టీ నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, అవుతా సైదులు,బషీర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపు కోరుతూ గడపగడపకు ప్రచార కార్యక్రమం



పాలక వీడు, మే 7(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బొత్తల పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి గెలుపు కోరుతూ గడపగడపకు ప్రచారంలో భాగంగా బొత్తపాలెం గ్రామంలో పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎన్ వి సుబ్బారావు ముఖ్య అతిధులుగా మండల ఎంపీపీ భూక్యా గోపాల్ , జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ విచ్చేశారు ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ది 13-05-2024 న జరిగే నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో 3వ గుర్తు ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి యొక్క హస్తం గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు, అందే రాజు, అత్తి రాంబాబు,అందే మాదవరావు,కిష్టిపాటి సైదిరెడ్డి,రామనర్సిరెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్,సి పి ఎం మండల కమిటీ సభ్యుడు వడ్డే సైదయ్య,సి పి ఎం మండల కార్యదర్శి ఆర్లపూడి వీరభద్రం, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పాలి

సంస్థాన్ నారాయణపురం, మే 07, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ హిందూ సనాతన ధర్మం, సీతారాముల పైన చేసిన అవమానకర వ్యాఖ్యల పట్ల క్షమాపణ చెప్పాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు.



మంగళవారం మండల కేంద్రంలో సమావేశమైన విశ్వహిందూ పరిషత్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలో అద్దంకి దయాకర్ మాట్లాడిన తీరు సరి అయింది రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని మతాలవారు ఓట్లు వేస్తున్నారనీ అలాంటప్పుడు హిందూ మతాన్ని అవమానించడం సరి అయింది కాదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గరిష శేఖర్, నాయకులు పట్నం బాలకృష్ణ, సికీలమెట్ల శశికాంత్, ఇడుకుల్ల సురక్షితం, సికీలమెట్ల వెంకటేష్, మోగుదాల ప్రదీప్, కేసాని స్వామి, రాపర్తి సందీప్, కదారి వినయ్, మరసాని సాయి, ఉష్కాగుల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**కిష్ట పాటి అంజిరెడ్డి**

పాలక వీడు, మే 7(ప్రజా జ్యోతి ):పాలకవీడు మండలం లో బొత్తలపాలెం, అలంగాపురం, రాఘవపురం, గుండ్లపహాడు గ్రామాలలో మే 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తు కి ఓటు వేసి అఖండ మెజరిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం లో మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి, మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటరెడ్డి, మంద నాగయ్య, యస్ టి సెల్ అధ్యక్షులు రామారావు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపు కోరుతూ గడపగడపకు ప్రచార కార్యక్రమం

పాలక వీడు, మే 7(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బొత్తల పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి గెలుపు కోరుతూ గడపగడపకు ప్రచారంలో భాగంగా బొత్తపాలెం గ్రామంలో పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎన్ వి సుబ్బారావు ముఖ్య అతిధులుగా మండల ఎంపీపీ భూక్యా గోపాల్ , జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ విచ్చేశారు ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ది 13-05-2024 న జరిగే నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో 3వ గుర్తు ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి యొక్క హస్తం గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు, అందే రాజు, అత్తి రాంబాబు,అందే మాదవరావు,కిష్టిపాటి సైదిరెడ్డి,రామనర్సిరెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్,సి పి ఎం మండల కమిటీ సభ్యుడు వడ్డే సైదయ్య,సి పి ఎం మండల కార్యదర్శి ఆర్లపూడి వీరభద్రం, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

హాలియా,మే7(ప్రజా జ్యోతి) : నల్లగొండ జిల్లా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. రఘువీర్ రెడ్డికి మద్దతుగా



పార్టీ కార్యకర్తలతో కలిసి హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు.కిరాణా షాప్ దారులు,ఓటర్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపుతున్నారని తెలిపారు.హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆయన వెంట సిపిఎం నాయకులు శ్రీనివాస్ రెడ్డి,అవుతా సైదులు, వెంకన్న,ధనమ్మ,చల్లా మట్టా రెడ్డి, గోపిశెట్టి సైదులు,వెంకన్న,షకీల్,ఎడ్ల సోమయ్య, నాగిరెడ్డి, రఫీ, వసంత కుమార్,చంద్రయ్య,సురభి నరేందర్, శ్రీను, అనిల్, రాము, సునీల్, కోటేష్,తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసమే కార్డన్ సెర్చ్

**కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి**

కోదాడ టౌన్ మే 7(ప్రజా జ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని కొమరబండ గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమతులు లేని 20 ద్విచక్ర వాహనాలు 2



ఆటోలను పట్టుబడి చేసినట్లగా తెలిపారు. ప్రజా శ్రేయస్సులో భాగంగా ఈ విధమైనటువంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల సహకరించాలని, గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లయితే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్డన్ సెర్చ్ లో కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తో పాటు నలుగురు ఎస్సైలు 25 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు నేల రాలిన మామిడి

**కన్నీరు తలపిస్తున్న మామిడి రైతులు**

పెన్ పహాడ్ ప్రతినిధి మే7(ప్రజా జ్యోతి): ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలడంతో మామిడి తోటల రైతులు కంటతడి పెట్టారు.ఆదివారం సాయంత్రం నుండి వీస్తున్న ఈదురు గాలుల బీభత్సానికి మామిడి రైతు కంట కన్నీరే మిగిలింది. మండల వ్యాప్తంగా ఉన్న మామిడి తోటలు పంట చేతికి వచ్చే సమయంలో ఈదురు గాలులతో మామిడి కాయలు రాలి పడిపోవడంతో తీవ్రంగా నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని లింగాల, దుపహాడ్, అనంతారం చీదేళ్ల గ్రామాలలో అన్నదాతలు రాలిన మామిడి కాయలను కుప్పలుగా పోసి లబోదిబోమంటున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ఈ విధంగా అవడంతో పెట్టుబడి కూడా వచ్చే విధంగా లేదని తీవ్ర మనోవేధనకు గురువుతున్నారు. చేతికొచ్చిన పంట కల్ల ముందే గాలి దుమారానికి నేల



రాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇకనైనా సంబందిత అధికారులు మామిడి తోటలను సందర్శించి నష్ట పరిహారం అంచనా వేసి తమకు నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ధూపహాడ్ గ్రామానికి చెందిన ఆర్తి కేశవులు ఐదు ఎకరాల మామిడి తోటలు పూర్తిగా మామిడికాయలు నేలరాలినాయి

**సుమారు రూ.మూడు లక్షల నష్టం వాటిల్లింది**
**-కేసిరెడ్డి రాంకోటిరెడ్డి**

ఐదు ఎకరాల్లో మామిడి పంట సాగు చేశాను. ఈదురు గాలులతో పంట పూర్తిగా రాలి సుమారు రూ. మూడు లక్షల నష్టం వాటిల్లింది.చీదేళ్ల గ్రామంలో మామిడి తోట కౌలురైతు మహమ్మద్ హైదర్ ఆలీ, ఆరెకరాల పంట నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వ అధికారులు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# రఘువీర్ రెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

మోతె మే7 (ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని గోల్ తండ గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు..గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తుపై ఓటు వేసి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీ కార్డులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు,కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి



చెందుతుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని ప్రచారంలో తెలియజేశారు. ప్రచారంలోఆయన వెంట ఎంపీపీ ఆశ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పిటిసి పందిళ్ళ పల్లి పుల్లారావు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపి అవకాశవాద బిఆర్ఎస్ పార్టీలను ఎండగట్టాలి

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె యాకుబ్**



గరిడేపల్లి మే 07(ప్రజా జ్యోతి): మతోన్మాద బిజెపి అవకాశవాద బిఆర్ఎస్ పార్టీలను ఎండగట్టాలనీ సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకుబ్ అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అచ్చా దిన్ పేరుతో ప్రతి పేదవాడికి పది లక్షలు అకౌంట్ వేస్తానని చెప్పి మాట తప్పారని,ప్రజల హక్కులను కాలరాస్తూ దేవుడి పేరుతో ప్రజలను మధ్య పెడుతున్నారని,పరిశ్రమలు మొత్తం ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పుతూ ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం దళితుడికి మూడెకరాలు భూమి,ఇంటికొ ఉద్యోగం ఇస్తానని చెప్పి మాట తప్పారని అందుకే బిఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారన్నారు.అవకాశవాద టిఆర్ఎస్ ని ప్రజలు ఎలా తిరస్కరించారో,మతోన్మాద బీజేపీని కూడా ప్రజల తిరస్కరించబోతున్నారని అన్నారు.నల్గొండ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి దేశంలోనే అత్యధిక మెజార్టీ గల పార్లమెంటుగా నల్గొండ ఉండబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, ఏనాల సోమయ్య,భిక్షం మీసాల మట్టయ్య,దోసపాటి సుధాకర్,గొల్లపల్లి శ్రీనివాస్, నందిపాటి మట్టయ్య,గూడెపు లక్ష్మయ్య,అంబటి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

అనంతగిరి మే7పౌ(ప్రజా జ్యోతి): రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యురాలు పద్మావతిరెడ్డి ఆదేశాల మేరకు వాయిలసింగవరం గ్రామంలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గద్దె రామారావు, సీనియర్ నాయకులు కొల్లు సుబ్బారావు, గూడపూరి పున్నయ్య, గుండ్లపల్లి వెంకన్న, కంటు చిన్న నాగేశ్వరరావు ,గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల గెలుపు ఖాయం**
**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



నాంపల్లి, మే,07(ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ల ఆధ్వర్యంలో మొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నేడు నాంపల్లి మండలం దామెర గ్రామం మాజీ సర్పంచ్ పోలగొని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఒంటెద్దు చలపతి రెడ్డి, కార్యకర్తలు పలువురు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ ఆరూ గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. దేశ, రాష్ట్రంలో ఎక్కడ చూసినా జనం కాంగ్రెస్, కాంగ్రెస్ అంటున్నారని అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమైనట్లు అని, భారీ మెజారిటీతో గెలుస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోయే వారిని ఎవరు అడ్డుకోవద్దని, ఎవరి ప్రాధాన్యత వారికి తప్పకుండా ఉంటుందని , ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో దామెర మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తల్లోజు నరసింహ చారి, పూదరి మదర్, బాలుసుల శ్రీనివాస్, బచ్చనబోయిన రవి,కో ఆప్షన్ మెంబర్ బత్తుల వెంకటయ్య, దామెర గ్రామ శాఖ అధ్యక్షులు మండల రవి,గున్నబోయిన నాగార్జున, గ్రామ ప్రధాన కార్యదర్శి పూదరి సైదులు, వార్డు సభ్యులు మమత రాజశేఖర్, బచ్చనబోయిన పద్మ శంకర్, యూత్ నాయకులు మండల విజయ్, మండల గిరి, వల్లపు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా సున్నపోలు పద్మావతి నియామకం



కొండమల్లేపల్లి మే 07 ప్రజా జ్యోతి: భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన సున్నపోలు పద్మావతిని నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావెళ్ళ కాశమ్మ , మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివ గౌడ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో నాలుగు వందల ఎంపీ సీట్లు గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క మహిళ కార్యకర్త పనిచేయాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నల్గొండ యంపి అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు.

## బిజెపి తోనే పేదలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

**బూర నర్సయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి**

**పందుల శరత్ గౌడ్**



చౌటుప్పల్ : పేదలకు అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందాలంటే బీజేపీ తోనే సాధ్యం అని బీజేవైఎం చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షుడు పందుల శరత్ గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం. దేవలమ్మ నాగారం లో బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా గడప గడప ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లను అమలుపరచడంలో,బిఆరెస్ చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు కనిపించడంలో రెండు పార్టీలు విఫలమయ్యాన్నారు. బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలి ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాల తోపాటు ఎమర్జెన్సీ లైట్లు కూడా ఏర్పాటు

**ఏఆర్ఓజి శ్రీనివాసరావు**



మిర్యాలగూడ, మే 07,( ప్రజా జ్యోతి ) :మిర్యాలగూడ నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలతో పాటు ఎమర్జెన్సీ లైట్ కూడ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మిర్యాలగూడ ఆర్డీఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి. శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ పట్టణంలోని 89 పోలింగ్ కేంద్రాల కోసం తీసుకు వచ్చిన ఎమర్జెన్సీ లైట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఎమర్జెన్సీ లైట్లను వాడుకోవాలని కోరారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో కమిషనర్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా, లైటింగ్, ఫ్యాన్స్, అవసరాలకు నీరు, తాగు నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం కల్పించాలని కోరారు. మండలాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎంఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలతో పాటు కూలర్లు, స్టాండింగ్ ఫ్యాన్స్ ఏర్పాటుకు, తాగు నీటితో పాటు మజ్జిగ పోలింగ్ అధికారులు సిబ్బందికి అందించే చర్యలు తీసుకోవాలని సెల్ కాన్ఫరెన్స్ కోరామని తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ ద్వారా టిఫిన్, భోజన సౌకర్యాలు కల్పించాలని కోరామన్నారు. పోలింగ్ పెంచేలా ఓటర్లను చైతన్య పర్చాలని కోరారు. ఈ నెల 8న పిఓలు, ఏపిఓలకు ఆఖరి విడత శిక్షణ ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ఉంటుందన్నారు. హోం ఓటింగ్ లో ఇంకా35 ఓటర్లు మిగిలి ఉన్నారని వారికి ఈ నెల 8న ఓటింగ్ ఉంటుందని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని 89 కేంద్రాలకు 5 వాట్ ఎమర్జెన్సీ లైట్లను అందించనున్నామని కమీషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. లైట్లో టార్చ్, బల్బ్ ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, సురేష్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్నలున్నారు.

## కొండ మల్లేపల్లిలో పారా మిలటరీ బలగాల కవాతు



కొండ మల్లేపల్లి మే 07 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలో మంగళవారం మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలో ఎటువంటి అలజడులు జరగకుండా ఓటర్ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సీఐ ధనుంజయ ,ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పారా మిలటరీ బలగాలు పోలీసుల కవాతు నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐ ధనుంజయ మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు అలజడులు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉద్దేశంతో ముందు జాగ్రత్త చర్యగా కవాతు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా శక్తులు అల్లరి మూకలు అలజడులు సృష్టిస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని వారు తెలిపారు.



## లక్ష మెజారిటీతో రఘువీరెడ్డిని గెలిపించాలి - ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 07, ( ప్రజా జ్యోతి ): లక్ష్యం మెజారిటీతో నల్గొండ ఎంపీ అభ్యర్థి కొందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )కోరారు. మంగళవారం డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి దామరచర్ల మండల కేంద్రం తో పాటు, బొల్లిగుట్ట తండ, జైత్రం తండా, తదితర ఆవాస ప్రాంతాలలో ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవకుడిగా ఉన్న తనపై అత్యంత ఆదరణ చూపిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా 50 వేల పైచిలుకు ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిపించారని అదే స్ఫూర్తితో ప్రజా బంధువు జానారెడ్డి తనయుడైన కుందూరు రఘువీర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. దామరచర్ల మండల కేంద్రంలోని గడపగడప ప్రచారం నిర్వహించారు. షాపుల వద్ద, హోటళ్ళ లో దోశ లు వేస్తూ, ఆప్యాయంగా పలకరిస్తూ, రోడ్ల పొమ్మంటూ ఉండే చిరు దుకాణాలు పండ్ల షాపుల వద్ద వారి సమస్యలను తెలుసుకుంటూనే తీరుస్తానని అభయమిస్తూ, ఓట్లను అభ్యర్థించిన తీరు పలుబురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, కొర్ర నాగు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడుగాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, బారెడ్డి గోవిందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## నల్లగొండ అభివృద్ధి చెందాలంటే... ఎంపీగా రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటేష్**



మిర్యాలగూడ, మే 07, ( ప్రజా జ్యోతి ): ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి పథంలో నడవాలంటే ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిమిట్టపల్లి వెంకటేష్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు సిగిలంబట్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ప్రచార సభలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని 46వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను, అమలు చేయబోయే మరిన్ని పథకాలను గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ కౌన్సిలర్రమేష్ నాయక్, బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలల్లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా గల్లంతు కావడం ఖాయమని





**నిడమనూరులో రఘువీర్ రెడ్డి బైక్ ర్యాలీ కార్నర్ మీటింగ్ విజయవంతం**

**ఎండను సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ ఎన్నికల రోడ్ షోలో పాల్గొన్న కార్యకర్తలకు కృతజ్ఞతలు**

**నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి**

నిడమానూరు,మే 07(ప్రజాజ్యోతి):పార్లమెంటు ఎన్నికలల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా గల్లంతు కావడం ఖాయమని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిడమానూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సిఎల్పీ నేత, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి మండల కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటువేస్తే మూసీలో వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకు అనుబంధం, ఆత్మీయత మరువలేనిదని, ఇండియా కూటమిలో భాగంగా రఘువీర్ రెడ్డి పోటీ చేయడం హర్షణీయమన్నారు.ఈ జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ హయాం లోనే జరిగిందని, దీనిపై చర్చకు సిద్ధమని జగదీశ్ రెడ్డి సవాలు కు ప్రతి సవాల్ విసిరారు.ఆగస్టు15వ తేదీలోపు రుణమాఫీ చేస్తాం అన్నారు.కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోని వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుంది అని అన్నారు, మరో సారి నల్గొండ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుంది అని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నుంచి లక్ష మెజారిటీ ఇచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలని నిడమానూరు మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని వారు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, పీసీసీ డెలికేట్ మెంబర్, రాజన్న గూడెం, తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివ మారయ్య, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి, యడవల్లి వల్లభ్ రెడ్డి, నిడమానూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాస్ యాదవ్ ,మేరెడ్డి వెంకట్ రాహుల్, వివేక్ రెడ్డి, పిసిసి డెలికేట్ మెంబర్ , రాజన్నగూడెం తాజా,మాజీ సర్పంచ్ ముంగిజ్యోతిశివమారయ్య, ఊట్కూరు తాజా,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్, కొండా శ్రీనివాస్ రెడ్డి,సురుగురు శేఖర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మజ్జిగపు దయాకర్ రెడ్డి,బత్తుల అశోక్,దేవిరెడ్డి నాగిరెడ్డి,ఎదుళ్ల సోమిరెడ్డి,మండలి గోవర్ధన్, సుంకర బోయిన వెంకన్న,వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు,గ్రామ శాఖలు కాంగ్రెస్,యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు ,

మతదితరులు,తరలి వెళ్లారు. సర్పంచ్,కొండా శ్రీను, దుబ్బాకుల రాంరెడ్డి, ముకుందాపురం ఎంపీటీసీ శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పోశం కోటిరెడ్డి, ఆర్ సుధాకర్ రెడ్డి, మట్టారెడ్డి, వల్లభ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## పోచంపల్లిలో ఈదురు గాలులతో వర్షం

**మార్కెట్ లో ధాన్యం**

**రైతుల గుండెల్లో గుబులు**

**ధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలి**

**కౌన్సిలర్ సురకంటి జ్యోతి రంగారెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మే7(ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా భారీ ఈదురు గాలులతో వర్షం కురిసింది. ఈదురు గాలుల బీభత్సానికి మార్కెట్ లో ఉన్న ధాన్యం రాశుల రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. పోచంపల్లి మున్సిపాలిటీలోని రెవణపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు మార్కెట్లలో గోరుగంటి నవీన్, దయాకర్ రెడ్డి పెద్దల బాలసుబ్రమణ్యం రైతుల ధాన్యాలు చుట్టూ వరద నీరు పేరుకుపోవడంతో జెసిబి సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సురకంటి జ్యోతి రంగారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సరైన వసతులు కల్పించకపోవడం అలాగే ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతులు అకాల వర్షానికి నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే కొనుగోలు వేగవంతం చేసి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని అన్నారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు ఆత్మహత్య!

కొండమల్లేపల్లి మే 07 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో రాకేష్ అనే వ్యక్తి రెడీమేడ్ వస్తున్న దుకాణంలో ఉరేసుకొని మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాకేష్ కుమార్ తండ్రి సోహన్లాల్ వయసు 24, కులం ప్రజాపతి ,వృత్తి కూలీ చిరునామా బాట్వా గ్రామం జిల్లా రాజస్థాన్ రాష్ట్రం మృతుడు రెండు సంవత్సరాల నుండి కొండమల్లేపల్లి లో గల కిరాక్ మేన్స్ వేర్ బట్టల దుకాణం లో పనిచేస్తూ రాత్రి సమయంలో అందులోనే పడుకునేవాడు మృతుడు మద్యానికి బానిస అయి ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబం లో గొడవలు జరిగేవి. ఈ రెండు విషయాల్లో మృతుడు కలత చెంది సోమవారం రాత్రి సమయంలో రోజు మాదిరిగా తను పడుకొనే కిరాక్ బట్టలు దుకాణంలకు వెళ్లి రాత్రి సమయంలో ఫ్యానుకు టవల్ తో ఉరి పెట్టుకొని చనిపోయినాడు తెల్లారి ఉదయం 10 గంటలకు యజమాని అయిన సందె కిరణ్ వచ్చి చూసేసరికే చనిపోయి ఉన్నాడు. ఇదే విషయం పోలీస్ వారికి చెప్పగా పోలీస్ వారు తల్లిదండ్రులకు సమాచారం అందించగా వారు దూరంలో ఉన్నందున మృతుడి బాబాయి అయిన సంపత్ చంద్ర వచ్చి దరఖాస్తుగా ఇవ్వగా సబ్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ మృతుడి చావుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడి బాబాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని తెలిపారు.





## కొండమల్లేపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**

కొండమల్లేపల్లి మే 07 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కొరకై మొదటి వార్డ్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి పాల్గొనీ ,అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని,నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసుకుందామని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందామని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు ఎమ్.ఏ ఖైజర్ ఖాన్ , జెడ్పిటీసి సలహాదారు పసునూరి యుగంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి ,పెద్దిశెట్టి సుధాకర్ మాజీ సర్పంచ్ లు అందుగుల ముత్యాలు,కుంభం శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, శంకర్ గౌడ్, కోడిదాల వెంకటయ్య,అందుగుల లింగయ్య వస్కుల బక్కలయ్య ,కల్లు ఉపేందర్ రెడ్డి, కోట్ల జగదీశ్,బూడిద మల్లేష్, బూడిద వెంకటయ్య, చుండూరు వెంకటేశ్వర్లు,ఎలిమినేటి సాయి , వస్కుల శ్రీను, జనార్ధన్, శ్రీను మోహన్, అజయ్, అశోక్ , మురళి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం,డబ్బు సంచులతో ఎన్నికలకు వచ్చే అభ్యర్థులను ఓడించాలి

**సిపిఎం నాయకులు.**

**సిపిఎం కి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న సిపిఎం నాయకులు.**

ఆలేరు, మే 7, (ప్రజాజ్యోతి)ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో సీపీఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, బుగ్గ నవీన్ లు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు కు పోటీ చేసే నాయకులకు మద్యం, డబ్బు లేకుండా ఎన్నికలలో పోటి చేసే సత్తా లేదని,ప్రస్తుతం రాజకీయాలు ధనవంతులు మాత్రమే పోటీ చేసేలా ఉన్నాయని, వారసత్వ రాజకీయాలు చేస్తూ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఒకపక్క బీసీలమని చెప్పుకుంటూ ఓటు అడుగుతున్న బూర నర్సయ్య గౌడ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ ల సమస్యలపై ఎప్పుడు కూడా మాట్లాడలేదని, కేంద్రం అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం కుల, జనాభా గణన ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నిచారు. ఢిల్లీ శివార్లలో రైతులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో 700 కు పైగా రైతులను చంపిన ఘనత మీదేనని, కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రజల సమస్యలు తెలియవని,ఏనాడైనా ప్రజల సమస్యలపైన పేపర్ ప్రకటన అయినా ఇచ్చిన దాఖలాలు లేవని, సామాన్యుడిని అని చెప్పుకుంటున్న మీ కుటుంబ నేపథ్యం ఏంటని ప్రశ్నించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని,తెలంగాణ కోసం ప్రాణాల అర్పించి అమరులైన చరిత్ర మాదని, తెలంగాణ ఉద్యమ అమరవీరులను మర్చిపోయిన చరిత్ర మీదని, నిరుద్యోగుల చావులకు కారణం మీరని, ప్రభుత్వ విద్యను బలహీన పరుస్తూ ప్రైవేట్ యూనివర్సిటీ లకు అనుమతులు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దని అన్నారు.అంబేద్కర్ వయోజనునికి ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు అని, ప్రజల తరపున కొట్లాడే కమ్యూనిస్ట్ నాయకుడు ఎండి జహంగీర్ కి ఓటు వేసి సిపిఎం ని చెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి కారె రాజు, నాయకులు సిరిగిరి స్వామి, బుగ్గ ఎర్రయ్య, గడ్డమీది యాదగిరి, సైదాపురం నరేష్, ప్రశాంత్, బుగ్గ ప్రవీణ్, సూదగాని మల్లేష్, కెక్కర్ల పెంటమ్మ, సూదగాని సత్యలక్ష్మి, బుగ్గ లక్ష్మి, గడ్డమీది బుచ్చమ్మ, అంగడి లక్ష్మీ తదితరులు ఉన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో సౌకర్యాలు కరువు

**అధికారులు సందర్శిస్తారు సమస్యలను పట్టించుకోరు**
**మండుటెండల్లో పనులు చేస్తున్న 100 రూపాయలు**
**కూలీలకు 500 రూపాయలు ఇవ్వాలని ప్రతిపక్ష విపక్ష పార్టీలు డిమాండ్**



మఠంపల్లి మే 07 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి కూలీలు మండుటెండల్లో సైతం పనులు చేస్తున్న కనీసం కూలీలకు రోజువారి కూలి 100 రూపాయలు దాట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కరువయ్యాయి. కూలీలకు టెంటు నీటి సౌకర్యం లేకుండా పోయింది.ఎండ తీవ్రతకు కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలి కానీ అవి ఎక్కడ కూలీలు నోచుకోవడం లేదు. గతంలో కూలీలకు గడ్డపార,తట్ట, గొడ్డలి,నీటి సౌకర్యం వంటి సౌకర్యాలు కల్పించేవారు.2005 లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైనప్పటికీ అయినప్పటి నుండి కూలీలు వాటినే ఉ పయోగిస్తున్నారు. మండలంలో కొన్ని గ్రామపంచాయతీలో కూలీలకు అందజేసిన తట్ట,పారా, గొడ్డలి కనుమరుగయ్యాయి. మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నూతనంగా తట్టా,పార, గొడ్డలి అందజేయాలని కూలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటికే నిప్పుల కొలిమిలుగా మారిన ఎండ లో కూలీలు పనిచేస్తున్నప్పటికీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంటు సదుపాయం లేకపోవడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఉపాధి కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినప్పటికీ నీటిమీద రాతలు గానే మిగిలిపోయాయి.గతంలో ఉపాధి కూలీలకు పేస్లిప్పు అందజేసేవారు కానీ ఇప్పుడు వారికి ఎంత రోజువారి కూలి వస్తుందో అర్థం కావడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కూలీలకు ఆన్లైన్ పద్ధతి ద్వారా కూలీలకు నేరుగా ఎకౌంట్లో రోజువారి కూలీ జమ చేస్తున్నారు. కాగా కూలీలకు ఎంత జమవుతుంది అర్థం కావడం లేదని ఆందోళన చెందుతున్నారు.ఉపాధి కూలీలకు కనీసం రోజువారి కూలీ 500 రూపాయలు ఇవ్వాలని ప్రతిపక్ష విపక్ష పార్టీలు పలుమార్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని నాయకులు అభిప్రాయపడుతున్నారు.ఉపాధి కూలీల ప్రదేశాన్ని సంబంధించిన అధికారులు సందర్శిస్తారు. కానీ సమస్యలను పట్టించుకోరు ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి.కాగా ఇప్పటికైనా మండలంలో ఉపాధి కూలీల పనుల ప్రదేశాన్ని సందర్శించి వారికి అవసరమైన సకల సౌకర్యాలు కల్పించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.





# నల్గొండ ఎంపిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటి ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మఠంపల్లి మే 07 ప్రజా జ్యోతి: మండలంలోని బూత్ నెంబర్ 114 లో కింది తండ గ్రామపంచాయతీ లో రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం ఈనెల 13వ తారీఖున జరగబోయే నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే రఘువీర్ రెడ్డి గెలుపుకై పోస్టర్లు పాంప్లెట్లు టూ విల్లర్ బైక్ స్టిక్కర్లు ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ,సిపిఎం పార్టీ నాయకులు ఆవిష్కరించి అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మాలోతు నాగు నాయక్, సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం భారతదేశ చరిత్రలో కనివిని ఎరగని రీతిలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు తన ఆదేశానుసారం కిందితండ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి ఓటర్ మహాశయులకు సోదర సోదరీమణులకు ఈవీఎం లోని సీరియల్ నెంబర్ 3పై హస్తము గుర్తుపై మీ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే రఘువీర్ రెడ్డి కి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించగలరని ఇంటింటి ప్రచారంలో విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో మాలోతు రవీందర్ నాయక్ బానోతు మేఘ నాయక్ మాలోతు బజ్జు నాయక్ మాలోతు తులసిరాం భూక్య డగన నాయక్ మాలోతు బాలు నాయక్ మాలోతు సైదా నాయక్ పీల్లుట్ల అంజి బానోతు బిచన మాలోతు నాగ కోకా లాలు బాలకృష్ణ బదియా హరియా చాంప్ల తదితర ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## కోర్రోని తండ మరియు దోనియాల గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక

**కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో చేరికలు**



కొండమల్లేపల్లి మే 07 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలంలోని కోర్రోని తండ మరియు దోనియాల నుండి సుమారు 70 కుటుంబాలు కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని లక్ష్య ఓట్ల మెజార్టీతో గెలిపియలని వారు తెలిపారు. కొండమల్లేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్పిటీసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజి సర్పంచ్ లు కొర్ర లాల్ సింగ్, రాము నాయక్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, జితేందర్ యాదవ్ ,సురేందర్ రెడ్డి, కొర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ దిన్నలో పోలీసులు కార్టన్ సెర్చ్

**30 ద్విచక్ర వాహనాలు**
**రెండు ఆటోలు సీజ్**

నేరేడుచర్ల మే 06(ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ హుజూర్ నగర్ సిఐ,హుజూర్ నగర్ సర్కిల్ ఎస్సైలు,ఐఆర్ బీఎన్, బలగాలు సిబ్బందితో కలిసి కార్టన్ సెర్చ్ నిర్వహించినట్లు స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు.మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ఇంట్లో ఎవరెవరు నివసిస్తున్నారు ఇతర ప్రాంతాలకు చెందిన వారు దొంగతనాలకు, అక్రమాలకు పాల్పడి తలదాచుకునేందుకు ఏమైనా వచ్చారని ఆరా తీశారు.కార్టన్ సెర్చ్ లో భాగంగా సరైన పత్రాలు,నెంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న 30 ద్విచక్ర వాహనాలను,రెండు ఆటోలను సీజ్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

